




# తొలి సమయం
దిన పత్రిక
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 196 గురువారం 24-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## పీఎం కుసుమ్ అమలులో
## రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి**



**న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 23:** కేంద్ర ప్రభుత్వం పీఎం-కుసుమ్ పథకం కింద రైతులకు నిరంతరం తగిన ప్రోత్సాహాన్ని అందిస్తున్నప్పటికీ.. తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేయ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. వ్యవసాయ రంగంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులపై భారం పడకుండా ఉంటుందనే ఉద్దేశంతో కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. అందులో భాగంగా రాష్ట్రంలో డి-సెంట్రలైజ్‌డ్ గ్రిడ్ అనుసంధానిత సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి అదనంగా 450 మెగావాట్ల సామర్థ్యంతో ఆమోదించామని తెలిపారు. దాంతో పాటుగా రాష్ట్రానికి 20 వేల సోలార్ అగ్రికల్చర్ పంప్‌సెట్లను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కేటాయించారని చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని తెలంగాణ రైతులకు పీఎం-కుసుమ్ పథకం ప్రయోజనాలను అందేలా చూడాలని కిషన్‌రెడ్డి తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

## స్థానికతపై
## ఓ పరిష్కారంతో రండి

**వైద్య విద్య సీట్ల వ్యవహారంపై తెలంగాణ**
**సర్కారుకు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం**



**న్యూఢిల్లీ, జూలై 23:** మెడికల్ సీట్ల వ్యవహారంలో స్థానికత అంశంపై పరిష్కారంతో రావాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. లేనిపక్షంలో ప్రభు త్వం దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని జస్టిస్ కె వినోద్ చంద్రన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీల తో కూడిన త్రిసభ్య ధర్మాసనం బుధవారం హెచ్చరించింది. ఈ నిబంధన వల్ల.. తెలంగా ణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని ప్రతివాదుల తరఫు న్యాయ వాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని సందర్భాల్లో తెలంగాణ వాసులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, పారామిలటరీ, ఇతర ప్రైవేట్ ఉద్యోగాల రీత్యా ఇతర రాష్ట్రాల్లో పనిచేయాల్సి వస్తోందని, దానివల్ల స్థానికత వర్తించక విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు.



# దంచి కొడుతున్న
# వానలు!

- ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరులో 23.4, ములుగు జిల్లా వెంకటాపురంలో 23.1 సెం.మీ.
- 12.30 గంటల వ్యవధిలోనే నమోదు
- అంతకుముందు 24 గంటల్లో వెంకటాపురంలో 25.8 సెం.మీ.. ఈ సీజన్‌లో ఇదే అత్యధికం
- చేపలు పట్టేందుకు వెళ్లి ముగ్గురి గల్లంతు
- నేడు ఉత్తర తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు!

**హైద్రాబాద్, జులై 23 :** నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. కొన్ని జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్ల రోడ్లు తెగి రాకపోకలు స్తంభించగా.. పంటపొలాలు నీట ముని గాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. బుధవారం ఉదయం 8.30 నుంచి రాత్రి 9 గంటల వరకు ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలో అత్యధికంగా 23.4 సెం.మీ., ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో 23.1 సెం.మీ. నమోదైంది.

ఇటు మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి బుధవారం ఉదయం 8.30 గంటల వరకు వెంకటాపురం మండలంలోనే 25.8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక వర్షపాతం.. బుధవారం ములుగు జిల్లా మంగపేట మండలంలో 11.95 సెం.మీ., ఏటూరునాగారం మండలంలో 10.53 సెం.మీ, ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం రవీంద్రనగర్‌లో 10.6, కౌటాలలో 10.3, భూపాలపల్లి జిల్లా టేకుమట్లలో 9.82 సెం.మీ., వికారాబాద్ జిల్లా చిట్టంపల్లిలో 8.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ ముసురు వాన పడింది. ములుగు జిల్లాలో పలు చోట్ల చెరువు కట్టలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన జిల్లా అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. గోవిందరావుపేట మండలంలోని గుండ్లవాగు, జలగలంచవాగును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు.

బొగత జల పాతం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పర్యాటకుల సందర్శనకు అధికారులు అనుమతి నిలిపేశారు. భారీ వర్షానికి కరీంనగర్‌లో రోడ్లన్నీ వాగుల్ని తలపించాయి. బెజ్జూరు మండలంలో కురిసిన వర్షానికి కృష్ణపల్లి-సోమిని గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ వంతెన ఉప్పొంగి ప్రవహించడంతో అవతల ఉన్న గ్రామాలకు రాకపోకలు నిలిచిపో యాయి. కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల నారచీరల ప్రాంతాన్ని గోదావరి వరద నీరు చుట్టుముట్టడంతో సీతమ్మ వారి విగ్రహంతోపాటు పరిసర లోతట్టు ప్రాంత దుకాణాలు నీట మునిగాయి. అలాగే పలు ప్రాంతాల్లో సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా.. కొన్నిచోట్ల అంతరాయం ఏర్పడింది. భూపాలపల్లి ఓపెన్ కాస్టు గనుల్లో నిలిచిన ఉత్పత్తి కారణంగా రూ.3 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. చేపల వేటకు వెళ్లి వేర్వేరు చోట్ల ముగ్గురు గల్లంతవ్వగా.. పిడుగుపాటుకు ఒకరు ప్రాణాలు కోల్పోయారు. కరీంనగర్ సాలేహనగర్‌కు చెందిన సయ్యద్ సర్వర్ (55), తన తమ్ముడి కుమారుడు సయ్యద్ రిజ్వాన్ (20), మహమ్మద్ ఇసాక్ (33)తో కలిసి తిమ్మాపూర్ మండలంలోని లోయర్ మానేర్ డ్యాం(ఎల్‌ఎండీ)లో చేపల వేటకు వెళ్లారు. ఈ సమయంలో సయ్యద్ రిజ్వాన్ ప్రమాదవశాత్తు నీటిలో పడిపోగా.. కాపాడేం దుకు పెద్దనాన్న సయ్యద్ సర్వర్ ప్రయత్నించి అతడితోపాటే నీటిలో మునిగిపోయాడు. మహబూ బాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బూరుగుగుంపులో చేపలు పట్టేందుకు వెళ్లి నరేశ్ (30) వాగులో గల్లంత య్యాడు. ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరుకు చెందిన తోటపల్లి వేణు (20) బైక్‌పై వెళుతుండగా పిడుగుపాటుకు గురయ్యాడు. దీంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

## రేషన్ కార్డులకూ సభలు
## పెట్టి గప్పాలు: కేటీఆర్



**హైదరాబాద్, జూలై 23**
చీకటి చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని, కాంగ్రెస్ అసమర్థ పాలనను చూశాక.. రాష్ట్రంలో గుర్రాలెవరో.. గాడిదలెవరో.. ప్రజలకు తెలిసిపోయిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మీ సేవా కేంద్రాల్లో ఇచ్చేసే రేషన్‌కార్డుల గురించి పెద్ద పెద్ద సభలుపెట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గప్పాలు కొడుతున్నాడని విమర్శించారు. ఆడబిడ్డలకు రూ.300కోట్ల మేర వడ్డీలేని రుణాలిచ్చి ఘనకార్యంలాగా కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటోందని, కేసీఆర్ హయాంలో రూ.3000 కోట్ల దాకా వడ్డీలేని రుణాలిచ్చినా.. గొప్పగా చెప్పుకోలేదన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం వికారాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు పలువురు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరిట అడ్డగోలు హామీల్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్.. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. కొందరు పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలా పని చేస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలవడం ఖాయమని, అప్పుడు అధికారులందరూ సెట్ రైట్ అవుతారని, పార్టీ శ్రేణులను వేధించే పరిస్థితి ఉండదని అన్నారు.

## గ్రంథాలయాల్లో ఆంక్షలు..
## దుర్మార్గం: హరీశ్



**హైదరాబాద్, జూలై 23:**
గ్రంథాలయాల్లోనూ నిషేధాజ్ఞల బోర్డులు పెట్టి.. విద్యార్థులు, నిరుద్యోగ యువతపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ దుర్మార్గానికి నిదర్శనమని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రశ్నించిన వారిపై ప్రభుత్వం పగబట్టినట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారని, ఇప్పుడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు పెట్టి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో గ్రంథాలయాల చుట్టూ తిరిగి.. వాటిని రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెసదేనన్నారు. రాహుల్‌గాంధీని సైతం లైబ్రరీకి తీసుకొచ్చి, బూటకపు హామీలిచ్చిన సంగతి మరిచిపోయారా? అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అవి రాజకీయ వేదికలు కావని గుర్తొచ్చిందా? అని గురువారం 'ఎక్స్' వేదికగా నిలదీశారు. విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే.. రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీయడం తగదని అభిప్రాయపడ్డారు.

# 42 శాతం సాధిస్తాం

## కేంద్రం మెడలు వంచైనా తెస్తాం.. రైతు చట్టాల్నీ అలాగే రద్దు చేయించాం

- **బీసీ రిజర్వేషన్లపై బీజేపీది ద్వంద్వ వైఖరి**
- **ఉపరాష్ట్రపతి పదవిని దత్తాత్రేయకు ఇవ్వాలి**
- **తెలంగాణ ప్రజల తరఫున కేంద్రాన్ని కోరుతున్నా**
- **ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**న్యూఢిల్లీ, జూలై 23:** కేంద్రం మెడలు వంచైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో మూడు వ్యవసాయ నల్లచట్టాలు చేస్తే.. వాటిని ఉపసంహరించుకునేలా చేశామని గుర్తు చేశారు. తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వ మెడలు వంచి రద్దు చేయించామని అన్నారు. చివరికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ రైతులకు క్షమాపణలు చెప్పాల్సి వచ్చిందన్నారు. బుధవారం ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో



రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. "బీజేపీ వాళ్లు వితండవాదం చేస్తున్నారు. శాసనసభలో చర్చ జరిగినప్పుడు తీర్మానానికి బీజేపీ, బీఆర్‌ఎస్, ఎంఐఎం, సీపీఐ మద్దతు ఇచ్చాయి. ఓవైపు తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు ఇస్తుంటే.. కేంద్ర బీజేపీ తాత్సారం చేస్తోంది. ఇక ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రాంచందర్‌రావు మాత్రం 'మీరెలా చేస్తారు? మీరు హామీ ఇచ్చుకుంటే మీరే చేసుకోండి' అని అంటున్నారు. లేదంటే ముస్లింలను రిజర్వేషన్ల నుంచి తొలగించండని వితండవాదం చేస్తున్నారు. ఇవాళ బీజేపీకి, కాంగ్రెసకు వేర్వేరు రాజ్యాంగాలు లేవు. అందరికీ అంబేద్కర్ రాజ్యాంగం ఒక్కటే. ఆ రాజ్యాంగానికి లోబడే రిజర్వేషన్లు పెంచాలంటున్నాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. వందేళ్ల నుంచి వాయిదా పడుతూ వస్తున్న బీసీ రిజర్వేషన్లు, కులగణనను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా పూర్తిచేసిందని తెలిపారు.

## ఆ విద్యార్థులను అనుమతించండి

**హైదరాబాద్ జూలై 23:** నీట్ పరీక్షకు ముందు నాలుగేళ్లు వరుసగా తెలంగాణలో చదివి ఉండాలన్న నిబంధన పై తాజా విద్యా సంవత్సరం 2025కు సంబంధించిన అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో.. కోర్టుకు వచ్చిన అభ్యర్థులను ఎంబీబీఎస్ బీడీఎస్ వంటి కోర్సులకు దరఖాస్తు చేసుకునేందుకు అనుమతించాలని హైకోర్టు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గత విద్యా సంవత్సరం సైతం.. ఈ నిబంధనను సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. అప్పట్లో హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నాలుగేళ్ల నిబంధనను కొట్టేసి, నివాస ధ్రువీకరణ పత్రం ఉన్న అభ్యర్థులందర్నీ స్థానికులుగానే గుర్తించి అడ్మిషన్ల ప్రక్రియలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## బీఆర్‌ఎస్, బీజేపీ..
## బీసీ వ్యతిరేక పార్టీలు

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్**




**హైదరాబాద్, జూలై 23 :**
బీజేపీ, బీఆర్‌ఎస్ బీసీ వ్యతిరేక పార్టీలుగా మారిపోయాయని, వాటిల్లోని బీసీ నేతలు ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెసతో జత కట్టాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. అగ్ర కులాల పార్టీల ఆధిపత్యాన్ని ఎదిరించి కాంగ్రెస్ పార్టీ తో జతకట్టాలని మహేషకుమార్ గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు ఆర్డినెన్స్‌కు రాష్ట్రంలో బీఆర్‌ఎస్ మోకాలడ్డుతుండగా, అసెంబ్లీ ఆమోదంతో పంపిన బిల్లులను ఆమోదించేందుకు కేంద్రంలోని బీజేపీకి మనసొప్పడం లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లంటే బీజేపీకి రుచించడం లేదని ఆరోపించారు. 9వ షెడ్యూల్‌లో చేర్చడం సాధ్యం కాదనుకుంటే అసెంబ్లీలో బీసీ బిల్లులకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎలా మద్దతిచ్చారు? బిల్లు ఢిల్లీకి వెళ్లాక ఎందుకు మాట మార్చారు? అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌ను స్తంభింపజేస్తామని స్పష్టం చేశారు.

## మోదీ మౌనం అనుమానాన్ని
## పెంచుతోంది

- **కాల్పులు విరమింపజేశానని ట్రంప్ పాతిక సార్లు అన్నారు**
- **కానీ, మోదీ ఒక్కసారైనా స్పందించలేదు**
- **ప్రధానిని చూస్తే ఏదో తేడా కొడుతోంది**
- **ట్రంపే కాల్పులను ఆపించారు: రాహుల్**

**న్యూఢిల్లీ, జూలై 23:** భారత్-పాకిస్థాన్ మధ్య తానే కాల్పులు విరమింపజేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికి పాతిక సార్లు అన్నారని.. దీనిపై మోదీ ప్రభుత్వం ఎందుకు స్పందించదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ నిలదీశారు. కాల్పులు విరమింపజేయడానికి ట్రంప్ ఎవరని ప్రశ్నించారు. దీనిపై ప్రధాని మోదీ ఒక్కసారి కూడా జవాబివ్వలేదంటే ఏదో తేడా కొడుతోందని వ్యాఖ్యానించారు. కాల్పుల విరమణ దిశగా మధ్యవర్తిత్వం నెరిపానని ట్రంప్ చెబుతూ ఉన్నా.. మోదీ మౌనం వహిస్తున్నారని..అమెరికా అధ్యక్షుడిగా విధేయుడిగా ఉండాలని అనుకుంటున్నారా అని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ప్రశ్నించారు. బుధవారం పార్లమెంటు ప్రాంగణంలో వారిద్దరూ మీడియాతో మాట్లాడారు. 'ట్రంప్ ఒకటికి పదిసార్లు నేనే యుద్ధాన్ని ఆపానంటూ భారత్‌ను అవమానిస్తుంటే మోదీ గట్టిగా స్పందించాలి. కానీ ఆయన మాట్లాడడం లేదు. ఇది ఆయన బలహీనతను సూచిస్తోంది' అని ఖర్గే అన్నారు. ప్రతిపక్షం డిమాండ్ చేసినట్లుగా ఈ అంశంపై పార్లమెంటులో ప్రధాని ప్రకటన చేయాలంటారా అని విలేకరులు అడుగగా.. ప్రధాని ఎలా ప్రకటన చేస్తారని రాహుల్ ఎదురుప్రశ్న వేశారు. 'ఆయనేం చెబుతారు? కాల్పుల విరమణ ట్రంప్ చేయించారని చెబుతారా? చెప్పరు. కానీ అదే కరెక్టు. మోదీ దాక్కోలేరు. ట్రంపే కాల్పులు ఆపించారు. యావత్ ప్రపంచానికీ ఈ వాస్తవం తెలుసు' అని అన్నారు. దేశంలో ఎన్నికలను దొంగిలిస్తున్నారని రాహుల్ మరోసారి ఆరోపించారు.



# విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయండి

**కొమరారంలో పి డి ఎస్ యు - పి వై ఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా విద్యార్థుల తరగతుల బహిష్కరణ.**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 23.** విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతు ఇల్లందు మండలం లో కొమరారం హై స్కూల్ లో విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులని బహిష్కరణ చేసి నిరసన తెలియచేసారు. ఈ సందర్బంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు మోతిలాల్, జిల్లా నాయకుడు క్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయడం లో ప్రభుత్వం విఫలం అయింది అని, నేటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రి లేదని, జిల్లా లో రెగ్యులర్ డి ఈ ఓ లేదని, మండలం లో రెగ్యులర్ ఎం ఈ ఓ లేదని, పూర్తి స్థాయి లో ఉపాధ్యాయులు లేక విద్యారంగం కుంటూ పడిందని, విద్యా నాణ్యత పడిపోయిందని, దేశంలో తెలంగాణ విద్యా శాతం అట్టడుగునా ఉన్నదని, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయికరణ చేస్తున్నారని, శాస్త్రియ విద్యా విధానం అమలు చేయడం లేదని అన్నారు. వే%శీ%టనే విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలనీ, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలిపారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

**వనపర్తి జిల్లా వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ జయప్రదం.**

**తొలి సమయం.. వనపర్తి.. జులై 23**

విద్యార్థులజి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా బందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యాసంస్థల బంద్ అనంతరం రాజీవ్ చౌక్ లో విద్యార్థులతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ కుమార్,గణేష్,వెంకటేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశి మాట్లాడుతూ.. . తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని కనీసం ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దండుకుంటున్నారని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని,రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా ర్థులను ఏకం చేసి




ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, హరీష్,ప్రవీణ్,అశోక్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి అనిల్,సూర్య, గణేష్, రాజు,నిఖిల్, భాస్కర్ ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం అవసరం

**జర్నలిస్టులకు అండగా ఉంటా - ప్రతి ఒక్క జర్నలిస్టుకు సొంతిల్లు..**

**ప్రమాద బీమా - ప్రెస్ క్లబ్ ఏర్పాటు - ఎమ్మెల్యే మెగా రెడ్డి**



**తొలి సమయం.. వనపర్తి.. జులై 23**

సమాజంలో జర్నలిస్టులకు, జర్నలిజానికి ఎంతో గౌరవం ఉందని, విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి అవసరమని ఒక్క జర్నలిస్టు తప్పు చేసిన జర్నలిజానికే అది మచ్చలా మారుతుందని జర్నలిస్టులు నిజా నిజాలను ఎత్తిచూపుతూ నిక్కచ్చి వార్తలు రాయాలని, జర్నలిజం విలువలు కాపాడేందుకు ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారులిబివనపర్తి జిల్లా చిట్యాల రోడ్డులోనీ ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తృతీయ మహాసభలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారుకొందరు జర్నలిస్టులు నాయకుల గుర్తింపు కోసం వెంపర్లాడతారని జర్నలిజం అనేది పార్టీలకతీతంగా పనిచేస్తూ నిజాలను నిర్భయంగా రాయాలన్నారు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గురించి ఎవ్వరు కూడా ఆహా ఓహో వార్తలు రాయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పథకాల మంచిని మంచిగా చెడును చెడుగా రాస్తే చాలు అన్నారువ్యక్తులపై ఉన్న బే దాభిప్రాయాలను వ్యక్తిగతంగానే ఉండనివ్వాలని జర్నలిజన్లో వ్యక్తిగత వ్యత్యాసాలకు తావివ్వకుండా వార్తలు రాస్తే బాగుంట ందని ఆయన సూచించారుప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసేలా వార్తలుం డాలని ఆయన కోరారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారని జర్నలిజానికి రాష్ట్ర సర్కార్ పూర్తిస్థాయి గుర్తింపుని స్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి నియోజ కవర్గం లోని జర్నలిస్టులకి ఎలాంటి ఇబ్బంది రాకుండా తాను చూసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వటం తో పాటు ఇంటి నిర్మాణాలు చేపడతామన్నారుప్రతి జర్నలిస్టుకు ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయిస్తామన్నారువనపర్తి నియోజకవర్గం గత 60 ఏళ్ల నుంచి అభివృద్ధిలో ముందుందని ఆయన అన్నారురాజావారి కాలంలోనే వనపర్తి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఉండేదని, ఆ కాలంలోనే అన్నదాతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సప్త సముద్రలు నిర్మించిన చరిత్ర వనపర్తి నియోజకవర్గంకు ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి జిల్లాలో ఈ మహాసభలు నిర్వహించి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్అలీ ని అభినందిస్తూ ఆయన సన్మానించారుతాను పదవిలో ఉన్నంతకాలం జర్నలిస్టులకు అండగా ఉంటానని.. ఎక్కడ ఏ సమస్య ఉన్న మండలాల వారిగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి మండలంలోనూ జర్నలిస్టులకు ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు జిల్లాలోని ఆయా మండలాల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి నియోజకవర్గం లోని పెబ్బేరుకు 133/kv సబ్ స్టేషన్ మంజూరు

**తొలి సమయం పెబ్బేర్**

కంచిరావుపల్లి గ్రామం దగ్గర భూమిని పరిశీలించిన పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుపెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో 133/kv సబ్ స్టేషన్ స్థలం పరిశీలించడం జరిగింది వనపర్తి శాసనసభ్యుడు మేఘారెడ్డి ఆదేశాల మేరకు కంచిరావుపల్లి గ్రామంలో సర్వేర్ తీసుకొని పోయి 156 సర్వే నెంబర్లు స్థలాన్ని సేకరించడం జరిగింది అక్కడ సబ్ స్టేషన్ కు స్థలం అనుకూలంగా ఉండడంతో అక్కడ పరిశీలించడం జరిగింది మండల సర్వేర్ తీసుకువెళ్లి స్థలం సేకరించడం జరిగింది పెబ్బేరు మండలానికి 133//kv సబ్ స్టేషన్ పెబ్బేర్ కు తీసుకురావడానికి వనపర్తి శాసనసభ్యుడు మెగా రెడ్డి ఎంతో కృషి చేయడం జరిగింది కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,



మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, యూత్ అధ్యక్షుడు రాజేష్,మాజీ డైరెక్టర్ రాములు కంచిరావుపల్లి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెబ్బేరు ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళా సంబరాలు

**తొలి సమయం పెబ్బేరు**

పెబ్బేరు మండలంలో రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని, సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోలు, 341 బస్ స్టేషన్?లలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు మేరకు.



సీఎం రేవంత్?రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో మహా లక్ష్మి పథకం ద్వారా 9 డిసెంబర్ 2023 న ప్రారంభించిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలవుతుందని బుధవారం పెబ్బేరు ఆర్టీసీ బస్ డిపోలో మహిళా సంబరాల కార్యక్రమం ఏర్పాటులో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ పద్మమ్మ, మాజీ కౌన్సిలర్ అక్కమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు ఇందిరా, మహిళా సంఘం పట్టణ అధ్యక్షులు శ్యామలమ్మ, చిట్టెమ్మ, చంద్రకళ, జమ్మలమ్మ, గౌతమి, జానమ్మ, ఉత్తరమ్మ, బస్సు డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కేంద్రంలో సీజ్ అయిన అక్షర కోచింగ్ సెంటర్ పై జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాల నేతలు.

**తొలి సమయం.. వనపర్తి.. జులై 23**



లి తప్పక సీట్లు తెప్పిస్తామని అమాయక విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసతులు లేకున్నా వేల రూపాయలు ఫీజులు దండుకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ సీజ్ అయిన అక్షర కోచింగ్ సెంటర్ యాజమాన్యం క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. వనపర్తి జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది,జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రామకృష్ణ, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ కుమార్,గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ తదితరులు ఉన్నారు

## మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మర్యాదపూర్వకంగా కలిసిన: వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**తొలి సమయం పెబ్బేరు**

ఈరోజు హైదరాబాదులో సచివాలయం నందు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు విజయ్ గౌడ్, ఎల్లస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత నివారించాలి

**వ్యవసాయానికి సరిపడా అందించాలి**

**సేవలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ పవార్ నాయక్ డిమాండ్**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 23.**

మండల అధ్యక్షులు మాట్లాడుతూ రైతుల వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా ,డి ఎ పి సప్లై చేయాలని మండలాల్లో యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ ఈరోజు కొమరారం గ్రామంలో రైతులతో మాట్లాడుతూ ఇల్లందు మండలం 90% శాతం వ్యవసాయ ఆధారిత మండలామాని ఈ మండలాలలో వరి, మొక్కజొన్న, పత్తి మిరప, కంది తగు కూరగాయ పంటలు లాంటి అనేక రకాల పంటలు పండిస్తున్నారు ఈ పంటలకు సరిపడా యూరియా,. డి. ఎ.పి దొరకక రైతులు తీరా ఇబ్బందుల పాల వుతున్నారని ఆందోళన చెందరు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా ,డిఎపి ను సప్లై చేయాలని డిమాండ్ చేశారు . ఈ సమస్య పరిష్కరించలనీ కొమరారంలో చుట్టుపక్కల ఉన్న రైతులందరూ ఉదయం 3 గంటలకు వచ్చి పడుతున్న వర్షానికి శాతం లెక్కచేయకుండా లైన్లో నిలుచున్నారని దేశానికి అన్నం పెట్టే రైతే రైతులందరికీ ఇలాంటి కష్టాలు రాకుండా చర్యలు చేపట్టాలని ఇది చాలా బాధాకరమైన విషయం వాపోయారు ఈ కార్యక్రమంలో మోడెం సంపత్,,పూసల శ్రీహరి, గుగులోతు వినోద్, బానోతు రాజేష్, జరపల కుమార్, తనగురు రవి, గుగులోతు కాలు జరపలా ఆనంద్ వాంకుడుత్ రవీందర్ జరపల సుజాత బాధావత నాజీ ధరావత్ తిరుపతి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మోపినటువంటి ఎన్ ఆర్ సి, సిఏఏ కేసు కొట్టి వేయబడినది. న్యాయం గెలిచింది

**తొలి సమయం, ఇల్లందు.జూల 23.**



వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సి ఎ ఎ బిల్లును వ్యతిరేకిస్తూ 2019, 2020 మధ్యకాలంలో చేసినటువంటి అనేక ఉద్యమాల్లో భాగంగా పెట్టిన అక్రమ కేసు లో ఎండి నజీర్ అహ్మద్, మౌలానా ఇనాయతుల్ల, సయ్యద్ మహబూబ్, తుపాకుల నాగేశ్వరరావు,రామ్ సింగ్ ల పై పెట్టిన కేసును ఈరోజు కోర్టు కొట్టి వేయడం జరిగింది ఈ సందర్భంగా కమిటీ జిల్లా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా చేసినటువంటి ఉద్యమాల్లో భాగంగా పెట్టిన అక్రమ కేసులో చివరకు న్యాయమే గెలిచిందని న్యాయస్థానంలో ఇలాంటి తీర్పులు మరెందరి జీవితాల్లో మార్పులు కానున్నాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

# మహిళల చిరునవ్వులతో, ప్రభుత్వం మనుగడ

**మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ మరియు భరోసా**

**అన్ని సంక్షేమ పథకాలు మహిళలకే - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 23**

మహిళల చిరునవ్వుతోనే ప్రభుత్వం మనుగడ సాగిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం ఆర్టిసి బస్టాండ్ నందు 200 కోట్ల ఉచిత ప్రయాణాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎస్పీ రోహిత్ రాజు మరియు స్థానిక సంస్థల అదనపు విద్యాచందన మరియు కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజే సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు మంది ఇప్పటివరకు ప్రయాణాలు సాగించారన్నారు. దీని ద్వారా మహిళలకు ప్రయాణ చార్జీ రూపంలో 6680 కోట్లు ఆదా అయ్యాయి అని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ మరియు భరోసా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలను మహిళలకే రూపొందించింది అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 9 బస్సులు నడుపుతున్నారు అని తెలిపారు. మహిళలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో ఏ సంక్షేమ పథకమైన ఇందిరమ్మ ఇల్లు, 500 గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు అన్ని మహిళలకే రూపొందించడం జరిగిందన్నారు. మహిళలకు ఇవ్వడం ద్వారా తమ కుటుంబాల అభివృద్ధితోపాటు దేశ అభివృద్ధికి తోడ్పడుతు ఒదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం పరుచుకొని మహిళలను అభివృద్ధి చెందాలన్నారు. దేశంలోనే ప్రభుత్వం చేపడుతున్న పథకాలు తెలంగాణ మోడల్ గా ఉన్నాయన్నారు. కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో భాగంగా కొత్తగూడెం నుండి హైదరాబాద్, నాగపూర్ మరియు రాజమహేం ద్రవరం వరకు జాతీయ రహదారులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కొత్తగూడెం ప్రధాన నగరంగా రూపాంతరం చెందుతు ఒదన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారులతో పాటు విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మణుగూరు నుండి కిరండోల్ రైల్వే లైన్ నిర్మాణానికి మంజూరు కాగా పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు 16 కిలోమీటర్ల రైల్వే లైన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ద్వారా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..**

ఒకప్పుడు నష్టాలలో ఉన్న ఆర్టీసీ సంస్థ ప్రభుత్వం ఏర్పడిన 18 నెల కాలంలో 200 కోట్ల ఉచిత ప్రయాణాలతో 6680 కోట్ల రూపాయలు ఆదాయాన్ని గడించటం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొత్తగూడెం మరియు పాల్వంచలో నూతన బస్టాండ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.**

ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడటం తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ఉపయోగపడుతున్నాయి అన్నారు . మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకొని మహిళలు ఉద్యోగాలకు, వైద్య అవసరాలకు, చదువుకోవడానికి ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుందని దీని ద్వారా ఆత్మస్థైర్యాన్ని ప్రభుత్వం నింపిందన్నారు. అనంతరం జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసిన మహిళా విద్యార్థులు, ప్రైవేట్ ఉద్యోగులకు మరియు లబ్ధి చేకూరిన మహిళల కు మంత్రి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంట పొలాలకు సాగునీటి విడుదల

**ఘనపూర్ రిజర్వాయర్ నుండి పాలకుర్తి**

**తొలి సమయం తొర్రూరు జూలై 23**

పాలకుర్తి నియోజకవర్గ రైతుల కోసం మరోపర్యాయంగా తన మాట నిలబెట్టుకున్న శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఘనపూర్ రిజర్వాయర్ నుండి సాగునీటిని విడుదల చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి ప్రధాన కాలువ ద్వారా నీటిని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు..ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.పాలకుర్తి నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చూడాలనే సంకల్పంతోనే నేను ప్రయత్నించాను. గతంలో ఇచ్చిన మాట మేరకు ఈ రోజు ఘనపూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేశాం. ఇది మా రైతుల పంటలకు జీవనాడిగా మారుతుంది అని అన్నారు. ఇప్పటికే వర్షాలు ఆలస్యంగా రావడంతో, ఖరీఫ్ సీజన్‌లో సాగు పనులు నిలకడగా సాగలేకపోతున్న నేపథ్యంలో ఈ నీటి విడుదల రైతులకు పెద్ద ఊరటను కలిగించింది. రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయడం వల్ల పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లోని పంట పొలాలకు తగిన నీటి సరఫరా అందనుంది..ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్యపై ప్రత్యక్షంగా స్పందించి తక్షణమే స్పందించిన యశస్విని రెడ్డి గారిని, కడియం శ్రీహరి ని, రైతులు హర్షాతిరేకాలతో అభినందించారు..



# విద్యాసంస్థల బంద్ విజయవంతం SFI-PDSU

**విద్యాశాఖ మంత్రిని నియమించాలి.**

**స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలి..**

**విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి.**

**NEP-2020 రద్దు చెయ్యాలి.**

**ప్రవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలి.**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం జులై 23**

భద్రాచలంవామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు బంద్ నిర్వహించడం జరిగిందని వామపక్ష విద్యార్థి నాయకుల న్నారు... ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, %ూూఖ% డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ,%ూణూఖ% రాష్ట్ర నాయకులు భూపేందర్, శివప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, గత కొన్ని సంవత్సరాలుగా 8,600 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రార్థుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులు అలాగే ,%వీజూ,ణజూ% పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలకు కళాశాలలు, హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్స్ జనరల్ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న మెస్ ,కాస్మోటిక్స్ బకాయిలను విడుదల చేయాలని, ప్రవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని, తదితర డిమాండ్ల విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బందు నిర్వహించడం జరిగిందని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించిన యెడల విద్యార్థులందరినీ ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బంద్ విజయవంతానికి సహకరించిన విద్యార్థులకు పాఠశాల కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థి సంఘ నాయకులపై దృశ్యగా ప్రవర్తించిన ఎంఈఓ కి నిరసనగా రేపు భద్రాచలం స్థానిక బందు కి పిలుపునివ్వడం జరుగుతుంది ఉద్యమాన్ని ఆపాలని విద్యార్థిని విద్యార్థుల సమస్యలను బయటకు రాకుండా ప్రయత్నం చేస్తూ ఇబ్బందులు గురిచేస్తున్న ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రేపు బందు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో... రామ్ చరణ్, ఆదిత్య స్టాలిన్ మనోజ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా ను పరామర్శించిన TWJF రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్

**మిత్ర న్యూస్ ఛానల్ సీఈవో ఎంవి రమణ**

**పాలమూరు జర్నలిస్టులు**



**తొలి సమయం వనపర్తి 23 జూలై**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఖాజా పాషా వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం మనకు తెలిసినదే.. బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్, ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులు సుకుమార్, ట్రెజరర్ వేణు, తో పాటు మహబూబ్నగర్ జిల్లా సూర్య స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ అలీముద్దీన్ , వార్తపవర్ తెలుగు దినపత్రిక మరియు మిత్ర న్యూస్ ఛానల్ సీఈఓ ఎడిటర్ పబ్లిషర్ యం వి రమణ, తదితరులు షాద్ నగర్ లో ఖాజా బాషా నీ కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి విజయకుమార్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు వాహనంపై దాడి చేసిన దుండగులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు భవిష్యత్తులో కొనసాగితే తీవ్ర పరిణా మాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు

## భవిత కేంద్రాన్ని సందర్శించిన విద్యాశాఖ సెక్రెటరీయోగితా రాణా



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 23**

కొత్తగూడెం లోని భవితా కేంద్రాన్ని సందర్శించి, దివ్యాంగ పిల్లలతో, వారి తల్లిదండ్రులతో ఇంటర్ యాక్ట్ అయిన విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా మాట్లాడుతూ, దివ్యాంగ పిల్లలకు అందవలసిన సదుపాయాలన్నీ పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా భవిత కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల యొక్క కౌశలాలను అభివృద్ధి పరచుకొని, సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అభ్యసించే విధంగా ఈ భవిత కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారుదివ్యాంగ పిల్లలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలాస్ , ఉన్నత విద్యాశాఖ కమీషనర్ దేవసేన అసిస్టెంట్ కలెక్టర్ (%ఖ/ర%) సౌరబ్ శర్మ, రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్ రాజీవ్ , మదన్ మోహన్ , %=జీణ% సత్యనారాయణ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి , జిల్లా కోఆర్డినేటర్ లు నాగరాజ శేఖర్, సైదులు, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ మహాలక్ష్మి పథకం వ్యాసరచన పోటీలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

**టిల్ ఫ్లవర్స్ విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూలై 23**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక గా చేపట్టిన తెలంగాణ ఆడపడుచులకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో 23/07/2025 నాటికి రెండు కోట్ల మంది ప్రయాణించిన సందర్భంగ భద్రాచలం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు అందులో భాగంగా వ్యాసరచన పోటీలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన పదో తరగతి విద్యార్థిని ఎడ్ల కారుణ్య మొదటి బహుమతి, మరో పదో తరగతి విద్యార్థిని అయిన సున్నం కీర్తిక రెండో బహుమతి సాధించినారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ద్వితీయ బహుమతుల విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహాలక్ష్మి పథకం విజయవంతం కొనసాగుతున్న నేపథ్యంలో వ్యాసరచన రూపంలో మహాలక్ష్మి పథకం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులను తెలియజేశారని అన్నారు. ప్రత్యేకించి లిటిల్ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ బహుముఖ ప్రతిభను కనబరుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఈ విద్యార్థిని విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ఎన్ని ఎక్కువ పోటీ పరీక్షల పాల్గొంటే అంత అనుభవాన్ని సాధిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందని స్పష్టం చేశారు.

# పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి !

ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ది రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ద

ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్చిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమాన వీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్దం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

# కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !




కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన-కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి అర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్దంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తేలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉంటుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్ణయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.

## పన్నుల విధానంతో
# ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఎ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రబుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్‌టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యులు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి.

## వర్షాకాలం..వ్యాధుల కాలం.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్..**



నాగర్ కర్నూల్,జులై 23

బిజినపల్లి మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఉప వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట దాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. మందుల నిల్వలను రికార్డులను పరిశీలించారు.వర్షాల కారణంగా వ్యాధుల తీవ్రత, పెరుగుతున్నాయని, రోగాలపై జాగ్రత్త వహించాలని, తగిన చర్యలు క్షేత్రస్థాయిలో తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఇంటింటా క్షేత్రస్థాయి సిబ్బంది పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని, దోమలు పెరుగుతున్నటువంటి ఆవాస కేంద్రాలను తొలగించాలని, ఇతర శాఖల సహాయ సహకారా లతో కార్యాచరణాలను రూపొందించుకొని అన్నారు.ముఖ్యంగా గర్భవతులలో ప్రమాదకర సాంకేతాలు కలిగినటువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించి, వారిని తగు ఆరోగ్య చర్యలు తీసుకొని అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రి లలో జరిగేటట్లుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ పరితోష్..**



సంగారెడ్డి,జులై 23

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. బుధవారం సింగూర్ ప్రాజెక్టుకు వచ్చే ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, ప్రస్తుత నీటి మట్టం వివరాలు, ప్రమాద కారణాల దృష్ట్యా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ కుండపోతలా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదన్నారు. ప్రమాద కారణాల దృష్ట్యా ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 ను సంప్రదించవలసినదిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు ఎవరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్ హెచ్ ఓ లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించవలసిందిగా సూచించారు. ఎస్పీ వెంట ఇరిగేషన్ ఎఈ, పుల్కల్ ఎస్ఐ విశ్వజన్ తదితరులు ఉన్నారు...

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించండి

**- ఎంపీడీవో అపర్ణకు వినతి పత్రం**

**- మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ నూతన అధ్యక్షులు బేగరీ అంజయ్య**



షాబాద్,జులై 23

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తమకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపో వడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా మని షాబాద్ మండలం ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ నూతన అధ్యక్షులు బేగరీ అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి ఎంపీడీవో అపర్ణకు వారంతరపు సమావేశ కార్యక్రమం ను బహిష్కరిస్తున్నట్లు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు జాబ్ కార్డు కలిగిన కూలీలను ఉపాధి పనులకు తీసుకెళ్లి పనులు చేస్తూ, రికార్డులు రాస్తూ ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేయడానికి ఎండకు, వానకు, చలిని భరిస్తూ గుట్టల్లో, చెరువుల్లో, తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక కుంటల్లోబాధ్యతగా పనిచేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. నాలుగు నెలల జీతాలు రాకపోవడంతో రోజువారి జీవన విధానంలో చాలా కష్టాలు అనుభవిస్తున్నామని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల మాజీ అధ్యక్షులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షులను కలిసిన అందేలా శ్రీరాములు, బీజేపీ శ్రేణులు..




మహేశ్వరం,జులై 23

మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందేలా శ్రీ రాములు , బీజేపీ శ్రేణులు బుధవారం ఉదయంరాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రావు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా అందెలా శ్రీరాములు మాట్లాడుతూ రాబో యే స్థానిక ఎలక్షన్లలో బిజెపి ముందంజలో ఉంటుందని భీమ వ్యక్తం చేశారు.గతంలో బి.ఆర్. స్. ప్రభుత్వం చేసిన పొరపాట్లు వాల్లనే ఈ రోజు అధికారం కోల్పోయి పార్టీ ఉనికి రోజు రోజుకు తగ్గిపోతుందని అన్నారు. అధికారం ఎవ్వరికి స్వాషితం కాదని ప్రజా సేవే కోసమే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పని చేస్తారని, ఏది ఏమైనా మహేశ్వరం నియోజకవర్గం లో ఈసారి తప్పకుండా భారతీయ జనతా పార్టీ గెలుపు కాయం అని ఆశభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో మహేశ్వరం బీజేపీ ఇంచార్జ్ అందేలా శ్రీరాములు, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నాను..

## దేమే కలాన్‌లో ఇద్దరు మృతి..

**- కలుషిత నీటితో వాంతులు వీరేచనాలు..**

**- మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్..**



కామారెడ్డి,జులై 23

తాడవాయి మండలం దేమే కలాన్ గ్రామంలో కలుషిత నీరు త్రాగి ఇద్దరు గ్రామస్తులు చనిపోయారు. గత మూడు రోజులుగా గ్రామంలో 20 మందికి పైగా గ్రామస్తులకు వాంతులు విరోచనాలు తీసుకుని ప్రైవేటు ఆసుపత్రు లలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. కొన్నింటి చిన్న భూమయ్య 65, మెట్టు స్వామి 35 వాంతులు విరోచనాలు చేసుకొని మూర్తి వార్త మృత్యువాత పడ్డారని గ్రామస్తులు తెలిపారు. పదుల సంఖ్యలో గత రెండు మూడు రోజులుగా గ్రామ ప్రజలు వాంతులు విరోచనాలతో బాధపడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆసుపత్రిలో వాంతులు విరేచనాలకు చికిత్సలు పొందుతున్నారు. గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామపంచాయతీ ద్వారా సరఫరా అయిన మంచినీటి కాలుష్యంతో గ్రామ ప్రజలకు వాంతులు విరేచనాలు అవుతున్నాయని పరిస్థితి విషమించింది అని గ్రామస్తులు తెలిపారు. దేమే కలాన్ గ్రామానికి చెందిన పదిమంది గ్రామస్తులు తాడ్వాయి మండల జిల్లా కేంద్రం కామారెడ్డి ఆసుపత్రులలో వాంతులు విరేచనాలకు వైద్య చికిత్సలు పొందుతున్నారు. ఊరికి వాంతులు వేరే పలువురికి వాంతులు విరోచనాలు కావడం ఇద్దరు మృత్యువాత పడటంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఏ సమస్యనో తెలియక అయోమయానికీ గురవుతున్నామని చెబుతున్నారు. మరికొందరు మూఢనమ్మకాల కారణాలు చెబుతున్నారు. గ్రామంలో ఇద్దరు మృత్యువాత పడటం పలువురు వాంతులు విరేచనాలకు ఆసుపత్రులు చికిత్స పొందడంతో గ్రామంలో భయాందోళనలు చెందుతున్నారు. దేమే కలాన్ గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# హత్య? ఆత్మహత్య నా విచారణ చేస్తున్న పోలీసులు



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 23.**

ఇల్లందు మండలం, బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ యాపలగడ్డ గ్రామ శివారులో వ్యక్తి ఉరివేసుకొని మృతి చెంది ఉండడం, హత్యనా ,ఆత్మహత్యనా అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.గ్రామానికి చెందిన ధరావత్ రమేష్ (32) కు... 11 సంవత్సరాల క్రితం టేకులపల్లి మండలం 9వ మైళ్ళు తండాకు చెందిన ఊర్మిలతో వివాహం జరిగగా ,వీరికి కుమారుడు, కూతురు ఇద్దరు పిల్లలు.కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు నెలకొన్న నేపథ్యంలో 20 రోజుల క్రితం ఊర్మిళ పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదు.ఈ క్రమంలో బుధవారం ఉదయం గ్రామ శివారులోని చెట్టుకి రమేష్ ఉరివేసుకొని మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది.విషయం తెలుసుకున్న ఇల్లందు పోలీసులు ఘటన స్తలికి చేరుకొని విచారణ చేస్తున్నారు .ఘటన స్థలంలో రక్తపు ఆనవాళ్లను గుర్తించి అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు.భార్య తరపు వాళ్లే కారణం.రాత్రి ఇంట్లో టీవీ చూస్తున్న రమేష్ నీ గుర్తు తెలియని, భార్యకు సంబంధించిన వ్యక్తులు వచ్చి బయటకు తీసుకువెళ్లారని. వాళ్లే ఘటనకు కారణమని మృతుడి తల్లి, పిల్లలు ఆరోపిస్తున్నారు.

# అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే జారే

**కాంగ్రెస్ ప్రభుత్వం బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారే**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జూలై 23**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేసే జారే ఆదినారాయణ దమ్మపేట మండలంలో రూ. 8.42 కోట్ల విలువైన బీటీ రోడ్ల, అభివృద్ధి ప్రారంభో త్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గిరిజన గ్రామాల మధ్య కనెక్టివిటీ మెరుగుపరిచే ఈ రోడ్లు ప్రజల రాకపోకలకు చాలా ఉ పయోగకరంగా మారనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రజల సౌకర్యం కోసం వారి అవసరాలను తీర్చడానికి మప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తూ నియోజకవర్గంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి పల్లె ప్రజలకు ప్రయాణాలను మెరుగు పరుస్తుందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీంద్రరెడ్డి, ఎంపీఓ రామారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ సాగర్



కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుత నందన్‌కు నివాళ్లు

**-సిపిఎం . సుందరయ్య నగర్ శాఖ**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 23.**

కేరళ మాజీ ముఖ్య మంత్రి, మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు విఎస్ అచ్యుత నందన్ మృతికి సిపిఎం సుందరయ్య నగర్ శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ మొదటి తరం కమ్యూనిస్ట్ నాయకుల్లో అచ్యుత నందన్ ఒక్కరిని తుది శ్వాస వరకు పార్టీ ఉద్యమంలో నిలచి వయస్సు రీత్యా ఆరోగ్యం సహకరించక పోయిన పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో తన వంతు పాత్ర నిర్వహించ్చారని అన్నారు. కేరళలో వివక్షతకు వ్యతిరేకంగా, పెత్తందార్ల కు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి జైళ్లు జీవితం కూడా అనుభవించ్చారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో శాఖ కార్యదర్శి కొడెం బోస్, ఎండీ అబ్బాస్, సోమ సుజాత, జైబున్నిసా, విజయ్ మోహన్ సింగ్, సోమ కృష్ణ, వజ్జా సురేష్,బోయిన పద్మ, పుష్ప, మహమూడ్, కృష్ణ రెడ్డి, ముత్తయ్య ,సూర్యనా రాయణ, నవీన్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం: వక్తలు

**తొలి సమయం వనపర్తి జూలై 23**

జిల్లాలో ప్రజా పోరాటాలతోని ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఆత్మకూరు సిపిఐ జిల్లా మహాసభలకు వెళ్లే వాహనాలను భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ ఎర్రజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దున్నేవాడికి భూమికోసం పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాల కోసం రైతులకు రుణమాఫీ కోసం,కూలీలకు గిట్టుబాటు ధర కోసం, రైతుకు గిట్టుబాటు రేటు కోసం సిపిఐ పోరాడుతూ వస్తోందన్నారు. వందేళ్ళ సిపిఐ పోరాటంలో ఎన్నో విజయాలను సాధించిందన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసి



తాగు సాగునీరు సంక్షేమ పథకాల కోసం పోరాడాలు ఉన్నారు. అందుకు సిపిఐ లో చేరాలన్నారు. అనంతరం వాహనాలలో ఆత్మకూర్ బయలుదేరి వెళ్లారు. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, పానగల్ మండల కార్యదర్శి దంగు కురుమయ్య, పెంటయ్య, పెద్ద హనుమంతు, జ్యోతి తదితరులుత పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకురాలికి అండగా ఉందాం

**జాడి మంజులను పరామర్శించిన బొమ్మెర శ్రీనివాస్**



**తొలిసమయం, కొత్తగూడెం, జులై 23 :**

తెలంగాణ ఉద్యమ నాయకురాలు, విద్యార్థి, మహిళా నాయకురాలు జాడి మంజుల గత కొంత కాలంగా గుండె, లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ వారి స్వగృహానికి వెళ్ళి పూర్తి విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పిన ఆయన ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆమె గత నేపథ్యాన్ని పరిగణలోకి తీసుకుని మాతృ సంస్థలైన విప్లవ పార్టీ నాయకులు ఎందుకు స్పందించట్లేదనే భాదను వ్యక్తం చేశారు. మహిళా నాయకురాల్ని కాపాడలేని పరిస్థితిలో వారు ఉన్నారా అంటూ తెలంగాణ ఉద్యమంలో పని చేసిన మహిళా నాయకురాలు అనారోగ్య పరిస్థితి చూసి చలించిపోయి భావోద్వేగానికి గురయ్యారు. ఇలాంటి పరిస్థితిలో మంజుల కుటుంబానికి తమ వంతుగా ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. అదే క్రమంలో తోటి ఉద్యమకారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సామాజిక, రాజకీయ, ప్రజా, మహిళ సంఘాల నాయకులు మానవత్వంతో స్పందించి మహిళ ఉద్యమకారురాలైన మంజులని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరు తమ వంతు సాయం చేయాలని కోరారు. ఫోన్.పే /గూగుల్ పే ద్వారా 9640542368 ద్వారా వారికి సహాయం చేయాలన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101